మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



- ఎన్నికలప్పుడు వచ్చిన నేతలు మళ్లీ తిరిగి రాలేదు..
- దారి ఇలా.. వెళ్లేదెలా ..
- గుడెబబల్లూరు గ్రామస్తుల ఆందోళన

మంత్రిగారూ.. జర పట్టించుకోండి సారూ..

# సావుకూ సౌలత్ లేదు..



నడుములోతు నీటిలోనే శవయాత్ర చేస్తున్న దృశ్యం

**కృష్ణ, ఆగస్టు 4, ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా, కృష్ణ మండలంలోని గుడెబల్లూరు గ్రామంలో గల రహదారి కుంటను తలపిస్తుంది. విషయంలోకి వస్తే.. ఆ గ్రామంలోని తిమ్మప్ప చెరువు నుండి అలుగు నీరు వెళ్లే కెనాల్ మడుగుగా మారడంతో దాన్ని పూడ్చి తాత్కాలిక మార్గం కోసం ఊరి డబ్బులతో గ్రామస్తులు రహదారిని నిర్మించుకున్నారు. వాహనాలు తిరిగి మట్టిరోడ్డు గుంతలుగా మారి అలుగునీటితో పాటు, గ్రామంలో మురుగు అంతా కొట్టుకుపోయి ఒకే దగ్గర నిల్వ చేరడంతో ఆ మార్గంలో వెళ్లే స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. శవయాత్రలకు వెళ్లడానికి ఆ ఒక్క మార్గమే ఉండటంతో, నడుములోపలికి దిగబడినా తప్పని పరిస్థితుల్లో ఆ మార్గం గుండానే వెళ్లాల్సి వస్తుంది. పొలాలకు బైక్ పై వెళ్లే రైతులకు ప్రయాణము చాలా ఇబ్బందిగా మారి అనేకమార్లు స్వల్ప ప్రమాదాలకు గురవుతున్నారు. ఆ రహదారిలో కాలినడక వెళ్లే వృద్ధులకు, మహిళలకు కష్టతరంగా మారింది. దీంతో స్థానికులు ఇంత నరకయాతన పడుతున్నా అధికారులకు పట్టదా.. అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో చెరువు కెనాలు రహదారి నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి మాట తప్పారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లు గడుస్తున్నా రహదారి నిర్మాణానికి స్థానిక నాయకులకు, అధికారులకు మొరపెట్టుకున్నా దీనికి మోక్షం కలగలేదని ప్రజలు వారి ఆవేదన తెలియజేశారు. గతంలో ఈ రహదారికి రోడ్డు మంజూరు చేస్తామని స్థానిక నాయకులు మాటిచ్చినా నిర్మాణానికి నోచుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత ఎంపీడీవో జానయ్య చెరువు కెనాల్ రహదారి నిర్మాణానికి ఎస్టిమేషన్ వేయగా, ఇరిగేషన్ అధికారులు ఆ కెనాల్ మా విభాగ పరిధిలోకి వస్తుందని అడ్డుకున్నారని పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర తెలిపారు. ఇరిగేషన్ వాళ్లేమైనా కెనాల్ నిర్మాణ పనులు ప్రారంభించారా అంటే అదీ లేదు. లోపం అధికారులదా లేక నాయకులదా..అని వాపోతున్నారు. ప్రస్తుత ప్రభుత్వము ఈ రహదారి నిర్మాణానికి స్థానిక ప్రజా ప్రతినిధుల చొరవ చూపి రోడ్డు నిర్మాణం మంజూరు చేయించి ఇబ్బందులను తొలగించవలసిందిగా కోరుతున్నారు.

### ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు



డ్రైనేజీ నిర్మాణానికి అక్టోబర్ 2న తీర్మాణం చేయించి, పంచాయతీరాజ్ అధికారి ఏఈ మారుతికి ఇచ్చాము. ఇరిగేషన్ విభాగంలో ఉన్నటువంటి కెనాల్ నిర్మాణాన్ని పూర్తిచేసిన తర్వాతనే సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేయాల్సి ఉంటుంది.

– రాఘవేంద్ర, గుడెబల్లూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ

### రహదారి సౌకర్యం కల్పించాలి



రైతులు వృద్ధులు, మహిళలు పొలానికి వెళ్లే క్రమంలో స్వల్ప ప్రమాదాలకు గురవుతూ ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. శవయాత్రలకు వెళ్లాలంటే నడుము లోపలికి దిగబడుతుందని గ్రామస్తులు వాపోయినా అధికార పార్టీ నాయకులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కరించాలి.

– కిట్టు, యువకుడు గుడేబల్లూరు

# కమలానికి కలిసొచ్చేనా..

- ఢిల్లీలో కమల నాథులతో గువ్వల మంతనాలు
- నల్లమల్లలో మారనున్న రాజకీయ సమీకరణం
- అచ్చంపేటలో బీఆర్ఎస్‌కు భారీ షాక్
- బీఆర్ఎస్ పార్టీ రాజీనామాను మాజీ సీఎం కేసీఆర్‌కు పంపిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



(ఫైల్)



BHARAT RASHTRA SAMITHI
DISTRICT NAGARKURNOOL

**వంగూరు, ఆగస్టు4 ప్రభాతర్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్భవించిన నాటి నుంచి పార్టీ జెండా పట్టు కుని నల్లమల్లలో తెలంగాణ నినాదాన్ని వినిపించిన బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రజల ఊహాగానానికి అందకుండా పార్టీ మారే ఆలోచన రావడంతో ఒక్కసారిగా నల్లమల్ల ప్రాంతంలో రాజకీయ సమీకరణం వేడెక్కింది. గువ్వల బాలరాజు పార్టీ మారడానికి గల కారణాలే మిటని పలువురు మేధావులు చర్చించుకుంటు న్నారు. తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగులో అడుగై ఉద్యమానికి ఊపిరి పోసి నమ్మిన భంటుగా ఉన్న గువ్వల బాలరాజు నేడు కారు దిగి కమలాన్ని అందుకోవాలని చూడటం కార్యకర్తలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆదివారం రాత్రి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో ఫోన్లో మాట్లాడి పార్టీ మారుతున్న విషయాన్ని చర్చకు తీసుకొచ్చారనే విశ్వాసనీయ సమాచారం. నాతో పాటు రావడానికి కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే గువ్వల అనుచరగణానికి సమాచారంఅందించినట్లు తెలుస్తోంది.మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాత్రం ఇప్పటికే కమల నాథులతో చర్చలు కొనసాగించారని ప్రస్తు తం ఢిల్లీలో బీజేపీ అగ్ర నేతలతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అచ్చంపేట నియోజకవర్గంలో మారనున్న రాజకీయ సమీకరణాల ప్రకారం కమలానికి కలిసొ చ్చేనా అనే చర్చలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలలో కొంత వరకు బిజెపి తమ సత్తా చాటడా నికి ప్రయత్నించిన విఫలమైందని చెప్పుకోవచ్చు కానీ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపి పార్టీలో చేరినట్లయితే ఈ ప్రాంతంలో బిజెపి పార్టీ బలపడుతుందని వివిధ పార్టీలలో ఉన్న బిజెపి అభిమానులు సీనియర్ నాయకులు బిజెపికి మంచి కాలం వచ్చిందని గుసగుసలు పెడుతున్నారు. గువ్వల బాలరాజు బిజెపిలో చేరి పాత కార్యకర్తలను సమకూర్చుకుంటే మరింత బలం చేకూరుతుందని కొంతమంది మేధావులు అభిప్రాయపడుతున్నారు. గువ్వల బాలరాజు హైదరాబాద్ చేరుకున్న తర్వాత అచ్చంపేట నియోజకవర్గంలోని తన అనుచరగణంతో సమావేశాన్ని నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నల్లమల్ల ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లేనని మేధావులు చెవులు కొరుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా గువ్వల బాలరాజు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి అట్టి పత్రాన్ని మాజీ సీఎం కేసీఆర్‌కు పంపినట్లు సమాచారం.

# చివరిదాకా కేసీఆర్‌తోనే..





- పార్టీ మారే ఆలోచన లేదు.. రాదు..
- తేల్చి చెప్పిన మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి
- గువ్వలకు నచ్చ చెప్పేందుకు ఇంటికి వెళ్లా : మర్రి జనార్దన్ రెడ్డి

**మహబూబ్నగర్ బ్యూరో, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీలో కొంత అలజడి నెలకొన్నది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ వీడుతున్నట్లు వార్త రావడం కొంత దుమారాన్ని రేపింది. అదే బాటలో కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు కూడా పార్టీ వీడుతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. దీంతో ఎక్కడ చూసినా కూడా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే చర్చ మొదలైంది. గువ్వల బాలరాజు తో పాటు మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి తో మరికొందరు కూడా పార్టీ వీడుతున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇదే విషయమై వార్త ప్రతినిధి నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " తాను జీవితాంతం కేసీఆర్ తోనే ఉంటానని, పార్టీని వీడే ఆలోచన లేనే లేదని తేల్చి చెప్పారు. గువ్వల బాలరాజు పార్టీ వీడుతున్నట్లు సమాచారం అందడంతో తాను ఇంకా బుజ్జగించేందుకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. గువ్వలను పార్టీ వీడొద్దని చెప్పినట్లు ఆయన వెల్లడించారు. అదేవిధంగా మా కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని ఫోన్లో సంప్రదించగా తనకు పార్టీ మారే ఆలోచన లేనేలేదని చెప్పారు. గువ్వల పార్టీ వీడుతున్నట్లు తనకు మాత్రం సమాచారం లేదన్నారు. ఆ విషయం తనకు తెలియదని కొట్టిపారేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు వార్తలు రాస్తున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

హాస్టళ్లలో తనిఖీలు..

# మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



విద్యార్థులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

**గద్వాల టౌన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని చింతల్ పేట్ నందు గల షెడ్యూల్డు కులాల ప్రభుత్వ బాలుర ఆనంద నిలయం వసతి గృహాన్ని, సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహంలో స్టోర్ రూమ్,వంట గదిని, నిల్వ ఉంచిన సన్న బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ బోర్డు ప్రకారం ఉందా అనే విషయాన్ని గమనించడంతో పాటు,ఆహార పదార్థాలు శుభ్రంగా నిల్వ ఉంచడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. విద్యార్థుల భోజనం కామన్ డైట్ ప్లాన్ మెనూ ప్రకారం ఉండాలని ఆదేశించారు.విద్యార్థులకు అందించే ఆహారం, స్వచ్ఛత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు..మీరు చాలా దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి చదువుతున్నారని, మీ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వము అన్ని విధాలుగా వసతి, విద్య, ఆహారం, తదితర సౌకర్యాలను కల్పిస్తోందని,ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సరైన విధంగా వినియోగించుకొని కష్టపడి చదువుకోని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.స్వయంగా విద్యార్థుల హాజరును పరిశీలించి,విద్యార్థుల హాజరు శాతం వంద శాతం ఉండేలా చూడాలని స్పష్టంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి నిశిత, వార్డెన్లు శ్రీను,మధు,రామకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్

**గద్వాల టౌన్ , ఆగస్టు 4, ప్రభాతవార్త:** నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పరిశీలించారు. సోమవారం గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని గంజిపేట వార్డు నం: 14లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల్లో నాణ్యతపై ఏమాత్రం రాజీ పడకుండా, ప్రతి దశలో పనులు వేగంగా, ప్రమాణాలకు అనుగుణంగా –మిగతా4లో..

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మహిళలు వ్యాపార రంగంలో రాణించి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళా పారిశ్రామిక వేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పై జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగాహాజరై మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. వరల్డ్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ఎంఎస్ఎం ఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు/ ఎంఎస్ఎంఈలకు బిజినెస్ యక్సలరేషన్ సపోర్ట్ అందనుంద. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామిక వేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుంది అని వీహబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ తెలిపారు. దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ డైవర్సి ఫికేషన్, బ్రాండింగ్ మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ తెలిపారు. ప్రోగ్రాంపైన అవగాహన కల్పించి మహిళల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డీ.ఆర్.డీ.ఓ మొగులప్ప, వీహబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీఊహ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి నాలుగు శాఖల అధికారులే..

- మిగతా శాఖల అధికారుల దుమ్మాపై చర్యలు కరువు
- పలుమార్లు పత్రికలలో వచ్చిన చర్యలు శూన్యం



ప్రజావాణిలో అధికారులు

**నవాబుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే అధికారుల ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు ఐదు శాఖల అధికారులు మాత్రమే హాజరు అవుతున్నారు. మిగతా శాఖల ఉన్నత అధికారులు ప్రజావాణి పై చిన్న చూపుతో దుమ్మా కొట్టినప్పటికీ అలాంటి శాఖల అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో భయం లేకుండా వారి ఇష్టారాజ్యంగా ప్రజావాణికి రావట్లేదని ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కారం చేయడానికి ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో తాహశీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. అయినా అధికారుల్లో ఎలాంటి మార్పులేదు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కూడా యధావిధిగా కొన్ని శాఖల అధికారులు మాత్రమే పాల్గొన్నారు. మిగతా శాఖల్నీ గైర్హాజరు అయ్యారు. ప్రజావాణికి రావలసిన కీలక శాఖల అధికారులు మండల ఎంఆర్ఓతో సహా కీలక శాఖల అధికారుల గైర్హాజర్ ఉంటే అర్జీదారులు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వారి సమస్యలను కలెక్టర్ ముందు పెడుతున్నారని వాపోతున్నారు. ప్రజావాణికి రాని అలాంటిశాఖల అధికారులపై ఎలాంటి మెమోగాని, చర్యలుగాని ప్రజా ప్రభుత్వంలో కనిపించడం లేదని ప్రజల్లో ఆగ్రహం వ్యక్తంఅవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజావాణికి రాకుండా ఉన్న అధికారులపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### భూ భారతి చట్టం రెవిన్యూ దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలి

- రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేష్ కుమార్



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రెవెన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, పాల్గొన్న అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు

**వనపర్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** భూభారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్ అదనపు కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్లతో రెవెన్యూ సెక్రెటరీ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు. ఆగస్టు 15న ఎల్.బి.స్టేడియంలో గ్రామ పరిపాలన అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల –మిగతా4లో..

# రావి వేప చెట్టుకు పెళ్లి

- గద్వాల జిల్లా చెన్నిపాడు గ్రామంలో వింత ఆచారం



రావి వేప చెట్టుకు పెళ్లి చేస్తున్న దృశ్యం

**మానవపాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** హిందువుల పవిత్ర శ్రావణమాసం ప్రారంభమైంది.ఈ పవిత్రమాసం సందర్భంగా ఓ అరుదైన పెళ్లి జరిగింది. ఇందులో విశేషం ఏముందిలే అనుకుంటున్నారా? అయితే ఇక్కడ పెళ్లి జరిగింది అమ్మాయి అబ్బాయికి కాదు రావి చెట్టుకు, వేప వృక్షానికి కల్యా ణం జరిగింది.ఈ వింత ఆచారం గద్వాల జిల్లా మానవపాడు మండలం చెన్నిపాడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఇంతకీ ఈ విధంగా ఎందుకు చేస్తారనే పలు విష యాలు ఆరా తీస్తే అర్చకులు, గ్రామస్తులు రావి, వేప వృక్షాలు లక్ష్మీనారాయణ స్వరూపమనేది భక్తుల ప్రగాఢ నమ్మకమని ఈదేవతా వృక్షాలను పూజించడం వల్ల జీవితంలోని సకల దోషాలు తొలగిపోతాయని వారి విశ్వాసం.దీంతో పాటు ఇలా చేయడం వల్ల సకల శుభాలు జరుగుతాయని వారు నమ్ముతారు. అందువల్లనే రావిచెట్టుకు, వేపచెట్టుకు పెళ్లి చేశారు. యువతి యువకులు ఈ వృక్షాలకు పూజల చేసి ప్రదక్షణలు చేసి ఓఇంటి వారవుతారని నమ్మకమని తెలిపారు.పూజా కార్యక్రమాల అనంతరం విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ పెళ్లి వేడుకలో భక్తుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

# ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- వన మహోత్సవం లక్ష్యం సాధించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు4 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 96 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ వెంకట రెడ్డి, ఆర్‌డిఓ నవీన్,గృహ నిర్మాణ పిడి వైద్యం భాస్కర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం లక్ష్యాలు సాధించాలి వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటే లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ వన మహోత్సవం వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లక్ష్యం 58 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 63 శాతం మొక్కలు నాటి రాష్ట్రం లో 12వ స్థానంలో ఉందని తెలిపారు. వివిధ శాఖల వారీగా మొక్కల లక్ష్యం, సాధించిన ప్రగతి కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్, జడ్చర్ల, –మిగతా4లో..

# 11న జాతీయ నులిపురుగుల దినోత్సవం

- జిల్లాలో 1నుంచి19 ఏండ్ల లోపు వారు 2,54,000
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 4,ప్రభాతవార్త:** నులిపురుగుల నివారణ కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఈ నెల11 జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ నెల 11న జాతీయ నూచిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించి 1నుండి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు.ఈ నెల 18న మాప్ అప్ రౌండ్ నిర్వహిచాలని, ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో,అదే విధంగా బడిబయట పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ వేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.కె. కృష్ణ మాట్లాడుతూ. జిల్లాలో 1నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలు 2,54,000 మంది –4లో..

## ప్రజావాణిలో ఎస్పీ కార్యాలయానికి 21 పిర్యాదులు

**గద్వాల టౌన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం గద్వాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 21 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస్ రావు క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు సంబందించిన ఫిర్యాదులు, కొడుకులు తల్లిదండ్రులను చూడకపోవడం, భార్యభర్తల మధ్య వేధింపుల పిర్యాదులు, గొడవలు, లైంగిక వేధింపులకు సంబంధించిన పిర్యాదులను జిల్లాఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎస్సైలను, సీ.ఐలనుజిల్లాఎస్పీ ఆదేశించారు. ఈకార్యక్రమంలో డి.ఎస్పి శ్రీ వై.మోగిలయ్య, అలంపూర్, గద్వాల్ సీఐ లు రవి బాబు, టాటా బాబు, పాల్గొన్నారు.



బాధితులనుండి ఫిర్యాదులను తీసుకుంటున్న ఎస్పీ శ్రీనివాస రావు

## తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి

**ఏఎంసీ వైఎస్ చైర్మన్ జవాజి శేఖర్ గౌడ్, జనంపల్లి శశికళ రెడ్డి**

**రాజాపూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కృషి చేస్తున్నట్లు ఏఎంసీ వైఎస్ చైర్మన్ జవాజి శేఖర్ గౌడ్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి అన్నారు. సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోడ్డులో గల వాల్మీకి భవనం వద్ద ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నిధులతో బోరు డ్రిల్లింగ్ చేసినట్లు తెలిపారు. ఈ బోరులో పుష్కలంగా నీరు వచ్చాయని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వనపర్తి రమణ, నాయకులు గోవర్ధన్ రెడ్డి, వనపర్తి నరహరి, గోనెల రమేష్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, ఇస్తారయ్య, నర్సింహ, ప్రశాంత్, జనార్ధన్, రాము, పంచాయతీ కార్యదర్శి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నిధులతో బోరు డ్రిల్లింగ్ చేయిస్తున్న దృశ్యం

## మిత్రుడికి రూ.50వేల ఆర్థికసహాయం అందజేత

**తెలకపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన గన్నోజు శివాచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో విషయం తెలుసుకున్న 2005,06 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి చదివిన తోటి మిత్రులు కలిసి ఆర్థికంగా భరోసా కల్పిస్తూ అండగా నిలిచారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిత్రునికి మెరుగైన చికిత్స కోసం సోమవారం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదార స్వభావాన్ని చాటారు. అదేవిధంగా స్నేహితుని కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు భాషమోని రమేష్, భోగరాజు రాముడు, ఎండి. షబీర్, నరేష్, మిత్రుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం స్నేహితులు

## సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పులిజాల పరశురాములు ఎన్నిక

**కల్వకుర్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా పులిజాల పరశురాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 1, 2వ తేదీల్లో కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన సీపీఐ జిల్లా 3వ మహాసభ ముగింపు రోజు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బాల్ నరసింహాల సమక్షంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా పులిజాల పరశురాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వంగూర్ మండలం పోతారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పరశురాములు 1998 నుండి విద్యార్థి యువజన రంగాలలో పనిచేస్తూ అంచెలంచలుగా ఎదుగుతూ వచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా కల్వకుర్తి నియోజకవర్గంలో సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నాపై నమ్మకం ఉంచి సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఆస్పత్రిలో రోగులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలి

**పివైఎల్, పిడిఎస్‌యు సంఘాలు**

**నారాయణపేటటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం గడ్డమీద అప్పక్ పల్లి దగ్గర ఉన్న జిల్లా ఆస్పత్రిలో రోగులకు వచ్చి పోయే ప్రజలకు సౌకర్యాలు కల్పించా లని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి సిద్దు, పిడిఎస్ యు జిల్లా అధ్య క్షులు సాయికుమార్, కో శాధికారిలు సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూ టీ సూపరింటెండెంట్ డా. ఆదిత్యతో మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రి వద్ద ప్రజ లు ఇబ్బందులు పడు తున్నారన్నారు. ఆస్పత్రిలో ప్రజలకు రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యం కల్పిం చాలన్నారు. పేషంట్లకు అంబులెన్స్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. తాగునీటి సౌక ర్యం, వర్షాకాలం దృశ్య ముందు జాగ్రత్తగా రోగులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా సెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఓపి ఒకటే ఉండడంతో ఉదయం నుంచి ప్రజలు క్యూలో నిలబడి ఎక్కువమంది ఇబ్బంది పడుతున్నారని. మరో ఓపి క్యాబిన్ ఓపెన్ చేయాలని సూచించారు.

## ఢిల్లీకి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**నారాయణపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** 42 బీసీ రిజర్వేషన్ సాధనలో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నారాయణపేట నుండి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు శరబ్ నాగరాజు, ఏ. కాంత్ కుమార్, కోనంగేరి హనుమంతుతో బాటు పలువురు మాట్లాడుతూ కేంద్రం మెడలు వంచైనా 42 శాతం బీసీ రిజర్వేషన్ ను సాధిస్తామన్నారు. బిజెపి పార్టీ బీసీలకు మోసం చేస్తుందన్నారు. సోనియా గాంధీ మాట ఇచ్చినందుకు తెలంగాణ వచ్చిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటం స్థానిక ఎన్నికల కోసం కాదని ప్రజాహితం కోసం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండలాల నాయకులు ఉన్నారు.



ఢిల్లీకి వెళుతున్న కాంగ్రెస్ నాయకులు

## మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**గండీడ్ తహసీల్దార్ మల్లికార్జున్ రావు**

**గండీడ్, ఆగస్టు 4, ప్రభాతవార్త;** వి ద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టి కాహారాన్ని అందించాలని గండీడ్ మండల తాసిల్దార్ మల్లికార్జునరావు తెలిపారు. సోమవారం గండేడ్ మం డల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంత రం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మల్లికార్జునరావు మాట్లాడుతూ అన్ని హాస్టల్లో ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనాన్ని అందించాలని సూచించారు. నాణ్యత లోపిస్తే, విద్యార్థుల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ జనార్ధన్, పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ మల్లికార్జున రావు

# మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కృషి

**కల్వకుర్తి, ఆగస్టు4 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పథకం మహిళల పేరిటనే అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 2వ విడతలో మంజూరైన 109 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవాలని అప్పుడే బిల్లులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమం కోసం అన్ని పథకాలు మహిళల పేరిట అందిస్తున్నారు అని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వడ్డీ లేని రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా పట్టణంలోని వీధి చిరు వ్యాపారులకు ప్రత్యేక షెడ్‌లు ఏర్పాటుచేశామని, ఈ నెల 11న వీధి చిరు వ్యాపారులకు నిజమైన లబ్దిదారులకు అందించేందుకు కమిషనర్, స్థానిక నాయకులు కృషి చేయాలని సూచించారు. మున్సిపాలిటి అభివృద్ధికి ఇప్పటికే ఎన్నో కోట్లు తీసుకొచ్చామని, అదనంగా మరో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు నివేదికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాభిప్రాయం మేరకే నాయకులకు నాయకులకు బీ ఫారం ఇస్తామని వారికీ మీ సంపూర్ణ మద్దతు ప్రకటించి అన్ని సీట్లను గెలిపించుకోవాలని కోరారు. అవినీతి పరలకు అవకాశం ఇవ్వడం లేదని మీరు మంచి సేవా చేసే వారికి అండగా నిలిచి మద్దతు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కుదుముల చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఏజాస్, చిన్న రాంరెడ్డి, గోరటి శ్రీనివాసులు, బాలునాయక్, మహిళా నాయకురాలు రేష్మాబేగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి సాధ్యం

**బిజెపి అమరచింత మండల అధ్యక్షురాలు మంగ లావణ్య**

**అమరచింత ఆగస్టు 4. ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలతో పాటు పట్టణాలు అభివృద్ధి చెందాయని అమరచింత బిజెపి మండల అధ్యక్షురాలు, మంగ లావణ్య, అమరచింత మండల బిజెపి ప్రధాన కార్యదర్శి, వినోద్ కుమార్ అన్నారు. సోమవారం బిజెపి మహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని అమరచింత మునిసిపల్ కేంద్రంలోని 2,6 వార్డులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి నాయకులు గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. అలాగే ఆయా వార్డులలో బిజెపి మండల అధ్యక్షురాలు, మంగ లావణ్య వార్డులో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశములో 100 కోట్ల జనాభా ఉన్న 81 కోట్ల గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా దేశంలో ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగిందని అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నాలుగు కోట్ల ఇండ్ల నిర్మాణం చేశామని ఆమె తెలిపారు. అలాగే ప్రధానమంత్రి బీమా యోజన ద్వారా దేశంలో 51 కోట్ల ప్రజలకు బీమా అందించిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసిన ఇప్పటి వారికి ఆ అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలు ప్రజలకు వివరించాలని ఆమె కార్యకర్తలను కోరారు. స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుకు ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల పనిచేసి బిజెపి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భీమసేన, నరసింహులు గౌడ్, వీరన్న గౌడ్, చిన్ని సీతారాములు, తోకలి రవి, బొంబాయి అంజి, ఆంజనేయులు, రవి వర్మ, నవీన్, మనోజ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న బిజెపి నాయకులు

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు చేపట్టిన ఎన్. కీమ్య నాయక్

**వనపర్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అదనపు కలెక్టర్ రెవెన్యూ విధులు నిర్వహిస్తున్న జి. వెంకటేశ్వర్లు ఫ్యూచర్ సిటీకి బదిలీ అయినందున వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఎన్.కీమ్య నాయక్ సోమవారం వనపర్తి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్‌కు పరిపాలన అధికారి భాను ప్రకాష్ పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు.



అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి**



వెన్నచెడ్ గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న మల్లు నరసింహారెడ్డి

**గండీడ్ ఆగస్టు 4, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎం. మనోజ్ కుమార్, గ్రంథాలయ అకౌంటెంట్ మహేష్‌లు గండీడ్ మండలంలోని వెన్న చేడ్, గండీడ్ గ్రామాల్లోని గ్రంథాలయాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రంథాలయాల్లోని సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

**జిల్లా అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.కీమ్య నాయక్**

**వనపర్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.కీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 53 ఫిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య ఇప్పటివరకు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు, మంత్రి నుండి వచ్చిన దరఖాస్తులు, కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుల పెండింగ్ వివరాలను వివరించారు. వచ్చే వారంలోగా దరఖాస్తులు అన్ని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్



ప్రిన్సిపాల్ సన్మానించిన స్కూల్ ఉపాధ్యాయ బంధం

**పెబ్బేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో టిపియుఎస్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో పెబ్బేరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. తూర్పుంటి నరేష్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ప్రిన్సిపల్ ని సోమవారం మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడు రావడం వలన మరింత బాధ్యత పెరిగిందని ఇకనుంచి ఎక్కువగా కష్టపడాల్సిన పని ఉందని తెలియజేశారు.

## 21వ రోజుకు చేరిన భూ నిర్వాసితుల రిలే దీక్షలు

**భూ నిర్వాసితుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి**

**డివైఎఫ్ఐ జిల్లా సహ కార్యదర్శి అరుణ్ కుమార్**

**నారాయణ పేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** గత నెల రోజులు గా భూనిర్వాసితులు తమకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరుతూ వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకో కుండా మొండిగా వ్యవహరించడం సరైనది కాదని భారత ప్రజాతం త్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ విమర్శించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రం లో భూ నిర్వాసితుల రిలే దీక్షకు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ మార్కెట్ ధరకు అనుగుణంగా భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారము చెల్లించేందుకు న్యాయ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం అందరి కళ్ళల్లో ఆనంద భాష్పాలు రాల్చలే గాని కొద్దిమంది భూనిర్వాసితు లకు కన్నీళ్లు మిగిల్చొద్దని అన్నారు. తరతరాలుగా అనుభవిస్తున్న తమ భూములను ప్రాజెక్టు కు అతి తక్కువ ధరకు ఇవ్వడం వలన నిర్వాసితుడు నిరాశ్రయులుగా మారే అవకాశం ఉందని వారు పొట్ట చేత పట్టుకుని వలసలే జీవనాధారంగా మారే దుర్భర పరిస్థితుల్లోకి నెట్టేయబడే ఆకాశంలో ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బలవంతపు భూసేకరణ ఆపాలన్నారు. రేలే దీక్షలలో భూనిర్వాసితుల అధ్యక్షులు మశ్చందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం భూనిర్వాసితుల నాయకులు సింగారం హన్మంతు, మల్లప్ప, లక్ష్మీకాంత్ రాఘవేంద్ర గౌడ్, కనకదాస్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



రిలే దీక్షలో మాట్లాడుతున్న అరుణ్ కుమార్

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం

**మక్తల్ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో సోమవారం చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు అధ్యక్షుడు సత్య ఆంజనేయులు తెలిపారు. కంటి వైద్య శిబిరంలో భాగంగా దాదాపు 100 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించి సుమారు 30 మందిని కంటి శస్త్ర చికిత్సల కోసం పాలమూరు తరలించామని అన్నారు. లైన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడం సత్యనారాయణ, బి.అంబాదాస్ రావు, డా. మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల్లో బిజెపికి రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది

**బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**

**గండీడ్ ఆగస్టు 4, ప్రభాతవావార్త:** దేశంలోనే కాకుండా రాష్ట్రంలో సైతం రోజురోజుకు బిజెపికి ప్రజల్లో ఆదరణ పెరుగుతునాదని వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం గండీడు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజి ఉపసర్పంచిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షులు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారని అన్నారు. దేశ అభివృద్ధి, దేశ రక్షణలో ప్రధాని నరేంద్ర మోడీ చూపుతున్న అమితమైన నిబద్ధత ప్రజల్లో విశ్వాసాన్ని నింపాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన రంగారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఎరుకలి రాములు, గోవిందపల్లికి చెందిన మాజీ ఉప్ప సర్పంచ్ బోయ కుర్మయ్యలు తమ అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. అనంతరం గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు క్యాసారం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు నచ్చి, నాయకత్వం పట్ల నమ్మకంతో ఇతర పార్టీల నాయకులు బిజెపిలో చేరుతున్నాంన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్నఈశ్వరప్ప, బిజెపి రాష్ట్ర నాయకులు గిరిమోనిశ్రీనివాస్, పరిగి అసెంబ్లీ కోకన్వీనర్ శంకర్‌నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, సుధాకర్ ఆచారి, మాజీ మండలఅధ్యక్షులు ప్రభునాయక్, మహిపాల్, మండల ప్రధానకార్యదర్శి రాజు, శ్రీనివాస్ గౌడ్, మల్కయ్య, భద్రేశ్వర్, నరసింహులు, సంతోష్ నాయక్, బాలయ్య, నరేందర్, బి శ్రీను, ఎం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొప్పుల రాజశేఖర్ రెడ్డి

## ఐదుగురు వ్యక్తులను బైండోవర్ చేసిన ఎస్ఐ



**ఆత్మకూర్ ఆగస్టు 4 ,ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి చెందిన ఐదుగురు వ్యక్తులు సత్ప్రవర్తన నిమిత్తం ఆత్మకూర్ తాసిల్దార్ ముందు సోమవారం రోజు బైండోవర్ చేసినట్లుగా ఆత్మకూర్ ఎస్సై నరేందర్ విలేకరులకు తెలిపారు. పట్టణానికి చెందిన రేవల్లి శ్రీనివాసులు, కురుమూర్తి, ఆనంద్, శ్యాంసుందర్ మరియు గడ్డమీద శ్రీనివాసులు తదితరులను తాసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లుగా తెలిపారు. ఆదివారం రాత్రి పట్టణంలోని మంజునాథ బార్ అండ్ రెస్టారెంట్లో తప్ప తాగి వాదోపవాదాలు చేసుకోవడమే కాకుండా ఘర్షణ తలెత్తడంతో ఐదుగురిపై కేసులను నమోదు చేసి ఆత్మకూర్ తాసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లుగా ఆయన తెలిపారు.

## ప్రతిభ పాటలతో విద్యార్థుల్లో చైతన్యం కలుగుతుంది

**గద్వాల టౌన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రతిభ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కలుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశభక్తిని చాటుదాం అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నారు.ప్రతిభ పోటీల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం తమ ఛాంబర్ లో ఆవిష్కరించి మాట్లాడారు. చదువుతో పాటు విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఆసక్తికరమైన ప్రతిభ పోటీలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,విద్యార్థులు ప్రతిభా పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈనెల 6,7తేదీలలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం,పాటలు, వ్యాసరచన,ఉపన్యాసం,5,8 తేదీలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపన్యాస,పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్య మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ఆశన్న,జిల్లా నాయకులు తిమ్మప్ప,నరసింహ, అభిరామ్,ప్రవీణ్,ఎలీషా,రాజేష్ పాల్గొన్నారు.



ప్రతిభ పోటీల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

## ప్రజావాణికి అధికారుల డుమ్మా

**అధికారుల నిర్లక్ష్యం.. తీరని సమస్యలు.. ఎంపీడీవో శివప్రసాద్**

**దేవరకద్ర, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కౌ కుంట్ల మండల కేంద్రంలో ప్రతి సోమ వారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహి స్తారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమా నికి అధికారులు గైరహాజరు కావడం పరిపాటిగా మారింది. ఆయా గ్రామాల నుంచి వచ్చే ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుంటారు. కానీ ప్రజావాణి కార్యక్రమానికి విద్యుత్ శాఖ, మండల విద్యాశాఖ, ఆరోగ్యశాఖల అధికారులు హాజరుకావడం లేదు.సర్వత్ర సమస్యలు పరిష్కరించాల్సిన పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో కుర్చీలు బోసిపోయాయి.

**ఎంపీడీవో శివప్రసాద్ కు వివరణ కోరగా...**

ప్రజావాణికి సమయపాలన పాటించని అధికారులు, గైర్హాజరైన సంబంధిత శాఖల అధికారులపై ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తామని ఎంపీడీవో శివప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుందర్‌రాజ్, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు

**శ్రీరంగాపూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జానంపేట గ్రామంలో మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో మహాసంపర్కు అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానంపేట బూతు అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,దేవా చారి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి నరేంద్ర మోడీ కేంద్రం ద్వారా ఇచ్చే నిధులను వివరించడం జరిగింది. గరీబ్ యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, పీఎం కిసాన్ నిధులు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పీఎం విశ్వకర్మ యోజన, అనేక పథకాలు ప్రతి గడపకు తిరిగి వివరించడం జరిగింది. స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నాయకులకు ఓటు వేసి గెలిపించాలని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిట్టి రాజుల శివ, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోపాల్ యాదవ్, పెబ్బేర్ పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్ నాయుడు, మాజీ అధ్యక్షులు కంచ ఆంజనేయులు నాయుడు, పెబ్బేరు మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## టీ షార్ట్ చైర్మన్‌తో అచ్చంపేట ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** తెలంగాణ స్కిల్, అకాడమిక్ అండ్ ట్రైనింగ్ శాటిలైట్ టీవీ ( టీషాట్) సీఈఓ బోధన పల్లి వేణుగోపాల్ రెడ్డిని సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కలిశారు. టీ షార్టు సిఈఓ కార్యాలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీ పిసిసి ఉపాధ్యక్షులు డా. చిక్కుడు వంశీకృష్ణ, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, టీ షార్ట్ సిఈఓ బోధన పల్లి వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, పదర మాజీ జెడ్పిటిసి రాంబాబు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కటకం శ్రీనివాసచారి, పార్టీ నాయకులు నరసింహ, రామ్మూర్తి, జబ్బు వెంకటయ్య, సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు) తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

**ఉప్పునుంతల ఆగస్టు 4 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను స్థానిక బిజెపి నేతలు ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాలు ద్వారా అందజేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయి వరకు అదేవిధంగా బిజెపి పార్టీని ప్రతి గడపకు తీసుకెళ్లే విధంగా పార్టీ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిలాల రమేష్ తెలిపారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మొగిలి చంద్రు, మండల ఉపాధ్యక్షుడు మదనాగుల శివశంకర్, యువమోర్చా నాయకులు రాజు ముదిరాజ్, కిసాన్ మోర్చ నాయకులు దుడ్డు సాయిబాబు యాదవ్, జగన్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, భాస్కర్, శంకర్, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చీడపీడలపై రైతులకు అవగాహన

**బిజినేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రొ॥ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రావెప్ విద్యార్థులు ఖరీఫ్లో సాగుచేసిన మొక్కజొన్న పంటపై ఆశించిన చీడపీడలపై అవగాహన కల్పించారు. మంగనూరు గ్రామంలో రైతులకు రావేపు విద్యార్థులు మొక్కజొన్న పంటపై ఆశించిన కత్తెర పురుగు గ్రుడ్లు పెట్టే దశను గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టి సకాలంలో పంటను కాపాడుకోవాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు సూచించిన మందులను తగినంతగా పిచికారి చేసి పంటల ను కాపాడుకోవాలని సూచించారు. నివారణ చర్యల్లో ప్రధానంగా వ్యవసాయ పద్ధతులు యాంత్రిక జీవ నియంత్రణ, రసాయన పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రావే విద్యార్థులు శ్రీజ కీర్తి, పూజిత, మంజుల, అంకిత, స్వాతి, మానస, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఊరూరా కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**అర్హులైన పేదలకు ఆహార భద్రత కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**నర్వ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఊరూరా కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రేషన్ కార్డులు మంజూరైన నిరుపేదల్లో ఆనందం ఉత్సాహం వ్యక్తం అవుతుంది. సోమవారం నర్వ మండల పరిధిలోని రాయికోడ్ తదితర గ్రామాల్లో నూతన రేషన్ కార్డులను అధికారులు, నాయకులు లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు ఆహార భద్రత కార్డులు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, ఖాజా మైనొద్దీన్, నారాయణ రెడ్డి, జబ్బార్,మన్సుర్, పి.రవి కుమార్, డీలర్ కృష్ణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, తహసీల్దార్ ఆంజనేయులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు తగ్గించాలి వినతి

**మద్దూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీలో మద్దూర్ పాత బస్టాండ్ ఆంజనేయస్వామి దగ్గర నుంచి చింతల్ దిన్ని రోడ్డు వెడల్పును 70 ఫీట్లకు మార్కు వేయగా దానిని తగ్గించి అటు 15 ఇటు 15 వరకు మార్కింగ్ చేయాలని బాధితులు కమిషనర్ను సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నిరుపేదళం ఉన్నందువలన మాపై దయవుంచి 30 ఫీట్ల వరకే 30 ఫీట్ల వరకే రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్, విజయ్ కుమార్, బాలగంగాధర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు పత్రాలను అందుకున్న కోలాటం కళాకారులు

**అయిజ, ఆగస్టు 4,ప్రభాతవార్త;** హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో లలిత కళ సమైక సామాజిక సంస్కృతి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవం 31వ సువర్ణ కంకణ అవార్డుల సంబరాలలో మండలంలోని దేవబండ, నవ్ రోజ్ క్యాంపు గ్రామాలకు చెందిన 20 మంది కోలాటం కళాకారునిలు పాల్గొని గెలుపు పత్రాలను అందుకున్నారు ఇందులో భాగంగా సంబరాలలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన కళాకారులు పాల్గొనగా దేవ బండ గ్రామానికి చెందిన మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో వీరు చక్కనైన కోలాటం ప్రదర్శన కనపరచడంతో రాష్ట్రం తరఫున వీళ్లు మొదటి బహుమతి గెలుపొందారు. దీంతో లలిత కళా సమైక్యవారు వారికి అవార్డు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మండలంలోని దేవబండ మరియు నౌరోజ్ క్యాంప్ గ్రామస్తులు మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి రాష్ట్ర స్థాయిలో కోలాటం ప్రదర్శించి గెలుపొందడం జోలాంబ గద్వాల జిల్లాకే పేరు తెచ్చారని కళాకారులకు అభినందనలు తెలిపారు.

# ఇచ్చిన మాటను నెరవేస్తున్నాం

**బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే..**

**పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**చిన్న చింతకుంట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నెరవేరుస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎం.ఎస్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రేషన్ కార్డు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిన, చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, రూ.500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, రూ.500 బోనస్, సన్న బియ్యం ఇస్తున్నామన్నారు.పదేళ్లగా అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయలేదని, ఒక్క రేషన్ కార్డ్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు.పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొత్తగా 5 లక్షల ,60వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు.పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయన్నారు, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని కోరారు. ఆడబిడ్డలను ఆర్థికంగా ఎదిగేందుకు ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని మరింతగా స్వయం ఉపాధిలో రాణించేలా ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు.ఈ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని ఏ పథకం ప్రవేశపెట్టిన మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు.అనంతరం 62 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అంతకుముందు దమగ్నాపూర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో అమ్మాపూర్ చెందిన బిఆర్ఎస్ ,బిజెపిలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర వ్యవసాయ కమిటీ చైర్మన్ కథలప్ప, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న, ఎంఈఓ మురళీకృష్ణ ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ కుమార్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐలు తిరుపతయ్య, అమీర్, నాయకులు మాజీ కోఆప్షన్ మహమూద్, యూత్ మండల అధ్యక్షులు రంజిత్ కుమార్ రెడ్డి, జిజి పౌలు, గంజి బాలరాజ్, ఏ మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శేఖర్, ప్రతాప్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు హాజరయ్యారు.



కొత్త రేషన్ కార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లోకి ముఖ్య నాయకులు**

**నవాబుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** టిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు మొదలయ్యాయి.మండల పరిధిలోని కూచూరు గ్రామ టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువ బీఆర్ఎస్ నాయకులు దాదాపు 30 మంది సోమవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వగృహంలో కూచూరు గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీలో గత 10 సంవత్సరాలుగా కొనసాగి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బైరి చంద్రయ్య యువ నాయకులు బైండ్ల శీను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పదేళ్ల పాలనలో పేదలకు అందని పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఫ్రీ కరెంట్, ఉచిత బస్సు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల మంజూరు, ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులు,గ్రామాలలో అండర్ డ్రైనేజీ పనులు సిసి రోడ్ల నిర్మాణం రహదారుల నిర్మాణం ఇలా చాలా అభివృద్ధి పనులు చేస్తున్న ప్రభుత్వం తీరును చూసి పార్టీలో చేరుతున్నట్లు కూచూరు గ్రామ యువకులు నాయకులు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూచూరు కాంగ్రెస్ నాయకులు తానం సురేష్, నర్సింలుగౌడ్, ఏఎంసి డైరెక్టర్ పిట్టల లాలు, సామెల్, ఆనుక్, భవాని కృష్ణయ్య, జంగయ్య మహేష్, బీరయ్య కర్రె లింగం, తదితర యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

## విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తుంది

**ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్**

**నారాయణపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి పరిషత్ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంచుతూ ముందుకు సాగుతుందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి ఎస్‌విఎస్ జూనియర్ కళాశాల ఏబీవీపీ కళాశాల నూతన కమిటీని ఎంపిక కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ మారుమూల గ్రాముల నుండి మహానగరాల వరకు విస్తరిస్తూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఏబీవీపి ముందుంటుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా విరాజల్లు తోందన్నారు.దేశంలో బార్డర్ వద్ద ఆర్మీ ఏ విధంగా పనిచేస్తుందో దేశ సమాజంకోసం అదేవిధంగా పనిచేస్తుందా అన్నారు. విద్యార్థుల కోసం ప్రతినిత్యం జాతీయభావజాలం నింపడంకోసం ప్రతినిత్యం పాటుపడుతుందన్నారు.అనంతరం నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి ఎస్‌విఎస్ జూనియర్ కళాశాల ఏబీ వీపీ కళాశాల నూటన కమిటీ ఎన్నుకున్నారు. ఎస్‌విఎస్ కళాశాల అధ్యక్షులుగా తరుణ్,రేణుక,కార్యదర్శిగా ఎస్.రవితో బాటు సభ్యుల ను ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి సతీష్, వంశీ, మురళి,ఆదర్శ్,అరుణ్,సంతోష్‌తో బాటు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి ఆరోగ్య భద్రతకు కృషి

**- మొబైల్ హెల్త్ క్యాంపుల ద్వారా పరీక్షలు**

**- ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**

**వెల్దండ, ఆగస్టు 4 ప్రభాతవార్త:** పేదవారి ఆరోగ్య భద్రతకు అన్ని విధాల కృషి చేస్తున్నట్లు ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి మాట్లాడుతూ అధునాతన టెక్నాలజీతో రూపొందించిన వన్ మోడీ హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150 పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడిన ప్రక్రియ అని, ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారముల గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాన్ని చేపట్టామని, ముఖ్యంగా లివర్ కిడ్నీలు, గుండె కొలెస్ట్రాల్, షుగర్, బిపి తో పాటు మొదలగు టెస్టులను ఉచితంగా మారుమూల గ్రామ ప్రజలకు అందించాలని ఉద్దేశ్యంతోనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ నెల 6వ తేదీ ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ప్రారంభిస్తున్నట్లు గ్రామ గ్రామాన క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వన్ మోడీ ఫౌండర్ సంతోష్ కుమార్, ఐక్యత పౌండేషన్ సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ధరలపై సమీక్ష

**త్వరలో మండల స్థాయి ధరలు నియంత్రణ కమిటీ ఏర్పాటు**

**గండీడ్ ఆగస్టు 4 ప్రభాతవార్త :** గండీడ్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణంలో ఉన్న ధరలపై నియంత్రణ పై సోమవారం గండీడ్ మండల ఎంపీడీవో కార్యాలయంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు గుమ్మడాల చెన్నప్పతో పాటు గుత్తేదారులు, సెంట్రింగ్ మేస్త్రీలు, తాపీ మేస్త్రీలతో ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, తహసిల్దార్ మల్లికార్జునరావులు సమీక్ష సమావేశం నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అందడంతో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల నుండి అధిక ధరలు వసూలు చేయడం సరికాదని తాసిల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో హరిచంద్ర రెడ్డిలు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇళ్లను నిర్మించాలనాదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీలు, గుత్తేదారులతో చర్చించి వాస్తవిక ధరలపై మార్గదర్శకాలు రూపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయనున్నామని, వారు పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి వెంకట్రాములు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప, ఇందిరమ్మ ఇండ్ల గుత్తేదారులు, సెంట్రింగ్ మేస్త్రీలు తాపీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

**అనుమతులు లేకుండా**

## విచ్చలవిడిగా ఫ్లెక్సీలు

**రాకపోకలకు అంతరాయం**

**గద్వాల టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా ఫ్లెక్సీలు పేడుతున్నారని, ప్రధాన రహదారుల పక్కన ఫ్లెక్సీలు పెట్టడంతో ఇరువైపుల ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పట్టణ వాసులు పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఫ్లెక్సీలు పెట్టే వారు మున్సిపల్ ఆఫీస్ అనుమతులు లేకుండా ఇస్తరాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలకు అవసరమైన ఒక మంచి మెసేజ్ లాంటి సందేశాలకోసం, ఏదైనా ఉన్నతమైన స్థాయిలో ఉన్న వ్యక్తుల సమాచారం తెలపడం కోసం ఫ్లెక్సీలు పెడితే బాగుంటుందనీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి , ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని ఫ్లెక్సీలు పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ మితిమీరిన సైజులతో పోటాపోటీగా వెలుస్తున్నాయనీ, నిబంధనలకు విరుద్ధంగా, మున్సిపల్ ఆదేశాలను ఉల్లంఘించి వ్యవహరిస్తున్న వారిపై సంబధిత అధికారులు చర్యలు తీసుకొని రహదారులకు అడ్డంగా, ప్రమాదకరంగ వున్న ఫ్లెక్సీలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ జెడ్పిటిసి రాంబాబు



జూపల్లి కృష్ణారావు సమక్షంలో

పార్టీలో చేరిన మాజజీ జెడ్పీటీసీ రాంబాబు

**అచ్చంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** పదరా మండల యువ నాయకుడు, మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రం నరసింహతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.మంత్రి జూపల్లికృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణల సమక్షంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను, అచ్చంపేట నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

## భక్తి ద్వారానే ముక్తి లభిస్తుంది : ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ,ఆగస్టు4 ప్రభాతవార్త:** భక్తి ద్వారానే మానసిక ప్రశాంతతతో పాటు ముక్తి లభిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండలంలోని కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మించిన చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, సురేందర్ రెడ్డి, రవీందర్‌రావు, మాజీ ఎంపిటిసి రాములు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య, శ్రీనివాస్‌యాదవ్, అల్లాజితో పాటు తదితరులు ఉన్నారు.

## నిర్జింత పాఠశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

**మద్దూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** నారాయణపేట ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని నిర్జింత జిల్లా పరిషత్ స్కూల్లో సోమవారం రోజు విద్యార్థులు టీచర్లు కలిసి మొక్కలు నాటారు. రకరకాల మొక్కలు నాటడం జరిగిందని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్, భీమ్‌సేన్, వెంకట రాములు, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడి కోసం 1001 బిందెలతో అభిషేకం



1001 బిందెలతో అభిషేకం చేస్తున్న దృశ్యం

**మానవపాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఈ ఏడాది ముందస్తుగా మురిపించిన వరుణుడు ఆ తర్వాత ముఖం చాటేసాడు. వర్షాలు లేక అన్నదాతల ముఖాల్లో నైరాశ్యాన్ని నింపాడు. వానదేవుడు కరుణ కోసం ఊరి దేవుళ్లకు జలాభిషేకాలు చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం శ్రావణమాసం కావడంతో గద్వాల జిల్లా ఉండవల్లి మండలం ఇటిక్యాలపాడు గ్రామస్తులంతా ఏకమై వరుణుడి రాక కోసం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి 1001 బిందెలతో అభిషేకాలు చేశారు. రైతులు మహిళలు గ్రామ ప్రజలంతా కలిసి వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. శివుడికి జల అభిషేకాలు చేయడం వల్ల సకాలంలో వర్షాలు కురిస్తాయని గ్రామస్తుల నమ్మకం అనంతరం గ్రామంలో ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**బిజినేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మద్యం తాగేందుకు భార్య డబ్బులు ఇవ్వలేదని క్షణికావేశంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగనూరు గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడి అన్న బత్తుల లింగయ్య ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నా యి. బత్తుల శ్రీశైలం (50) గత కొన్నేళ్లుగా మద్యానికి బానిసగా మారినట్లు వివరించారు. ఆదివారం రాత్రి భార్య లక్ష్మమ్మ వద్ద మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని గొడవ పడినట్లు తెలిపా రు. మద్యం తాగినందుకు డబ్బులు ఇవ్వనని నిరాకరించడంతో క్షణికావేశంతో గ్రామ శివారులోని మదిరెడ్డి బాల రెడ్డి పొలంలో కడికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించాడు. విషయం తెలుసుకుని బత్తుల శ్రీశైలంను ఆసుపత్రికి తరలిం చేలోపు మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య ముగ్గురు కూతుళ్లు కుమారుడు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## తల్లిపై దాడి కేసు నమోదు

**శ్రీరంగాపూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని నగరాల ఒకటవ సెంటర్‌కు చెందిన శేఖర్ తన సవతి తల్లి అయిన చెన్నమ్మతో గొడవపడి రాయితో తలపై కొట్టగా ఆమె తలకు గాయం అయింది. చెన్నమ్మ ఫిర్యాదు మేరకు శేఖర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ తెలియజేయడం జరిగింది.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**అచ్చంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు సమక్షంలో అచ్చంపేట మండలం గుంపన్‌పల్లి గ్రామానికి చెందిన యువకులు శ్రీకాంత్ నాయక్, శ్రీ రామ్, సురేష్, అశోక్‌లు భారతీయ జనతా పార్టీలో చేరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి అభివృద్ధి సంక్షేమ పాలన పట్ల ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మంగ్యనాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జానకి, తేజస్విని, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్యానాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామచంద్రయ్య, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, శివ చంద్ర, అంతటి వెంకటేష్, సాంబయ్య, భాను ప్రసాద్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**వెల్దండ, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంటోని పల్లి గ్రామానికి చెందిన కంతం అంజమ్మ అనారోగ్యానికి గురై హైదరాబాద్లోని ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సహకారంతో రూ.21,500 రూపాయల చెక్కు మంజూరు కావడంతో సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సురేందర్, గ్రామ కార్యదర్శి ఫయాజ్‌తో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

